



నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

కర్నూలు కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 31న జరగాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రంజాన్ పండుగ సెలవు దినం సందర్భంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పి. రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా కేంద్రానికి రావద్దని సూచించారు.

అచ్చమైన తెలుగు పండుగ



- నేడు శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది
- ఉగాది వేడుకలకు సిద్ధమైన జిల్లా ప్రజలు
- పుణ్యక్షేత్రాల్లో సందడి

కర్నూలు కల్చరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెలుగు వారికి సంవత్సరాది 'ఉగాది' పండుగను ఆదివారం జిల్లా ప్రజలు ఘనంగా నిర్వహించుకోనున్నారు. విశ్వావసు నామ తెలుగు సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. కొత్త దుస్తులు ధరించి, ఉగాది పచ్చడి స్వీకరించి, ఇంటిల్లిపాది ఆలయాలకు వెళతారు. పంచాంగం వింటారు. వివిధ ప్రాంతాల్లో కవి సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. కొత్త సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నూతన వస్తు, వాహనాలను కొంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాలలోని వివిధ పుణ్యక్షేత్రాల్లో ఉగాది వేడుకల సందడి బాగా కనిపిస్తోంది. ఉగాది పర్వదిన సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు శ్రీగిరికి చేరుకున్నారు. అలాగే మహానంది, అహోబిలం, యాగంటి వంటి పుణ్యక్షేత్రాల్లోనూ వేడుకల సందడి బాగా కనిపిస్తోంది.

నగరంలో ఉగాది వేడుకల సందడి....

నగరంలో ఉగాది వేడుకల సందడి గత మూడు రోజులుగా బాగా కనిపిస్తోంది. వస్తు, వాహన, వస్త్ర దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడుతున్నాయి. ఉగాది సందర్భంగా నూతన దుస్తులు ధరించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఉగాదికి ప్రత్యేకంగా వస్త్రదుకాణాలు నూతన స్టాకు తెప్పించి అమ్మకాలకు పెట్టారు. ఉగాది పండుగ సందర్భంగా గృహాలకు రంగులు వేసుకొని శోభాయమానంగా తీర్చిదిద్దుకున్నారు. వేడుక రోజున ఉగాది లక్ష్మికి సమర్పించే నైవేద్యాలు, పూజా సామాగ్రి, పూల కొనుగోళ్లకు నగరంలోని సీ.క్యాంపు, పెద్ద మార్కెట్, కొండారెడ్డి బురుజు తదితర ప్రాంతాలన్నీ జనసందడిగా మారాయి. పండ్లు, అరటి, మామిడి ఆకులు, బంతిపూలు, ఇతరత్రా పూజాద్రవ్యాల కొనుగోలు కేంద్రాలు కిక్కిరిసి కనిపించాయి.



పూలు కొనుగోలు చేస్తున్న ప్రజలు



మామిడి ఆకును కొంటున్న మహిళలు

సారా నిర్మూలనకు అందరూ సహకరించాలి: ఎస్పీ



పోస్టరును ఆవిష్కరిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు అర్బన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): సారా నిర్మూలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, నిర్మూలనకు అందరూ సహకరించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు. జిల్లా ఎక్సైజ్ ఈఎస్ సుధీర్‌బాబు, సీఐలు చంద్రహాస్, రాజేంద్ర ప్రసాద్ నవోదయం ఎన్‌ఫోర్స్‌మెంట్ పోస్టర్‌ను ఎస్పీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ నాటుసారా రహిత జిల్లాగా తయారు చేయడమే లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. నవోదయం రెండో దశలో ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్టివిటీస్‌పై అవగాహన, దాడులు విస్తృతం చేయడమే ప్రక్రియలో పోలీసుల ప్రాత్ర కూడా కీలకంగా ఉంటుందని తెలిపారు. ఈఎస్ సుధీర్ బాబు మాట్లాడుతూ నవోదయం అమలు దశ, జిల్లా స్థాయిలో కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్‌నెస్ అండ్ రెస్పాన్స్ గురించి ఎస్పీకి వివరించారు. కార్యక్రమంలో టౌన్ డీఎస్పీ బాబు ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'పది' పరీక్షకు 117 మంది గైర్హాజర్

కర్నూలు ఎడ్యుకేషన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన ఒకేషనల్ పరీక్షకు 117 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ తెలిపారు. కర్నూలు జిల్లాలో 6339 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, 6,222 మంది హాజరు కాగా, 117 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షలను పర్యవేక్షించడానికి జిల్లాలో 4 పరీక్ష కేంద్రాలను డీఈవో, 12 పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్, స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్స్ 34 పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారని తెలిపారు.

కన్నుల పండువగా ఆది దంపతుల ప్రభోత్సవం

శ్రీశైలం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): శ్రీగిరిలో ఉగాది మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారం క్షేత్ర రథవీధుల్లో అశేష భక్తజనం మధ్య స్వామి, అమ్మవార్లకు ప్రభోత్సవం నిర్వహించారు. ఈ వేడుక అనంతరం రాత్రి భ్రమరాంబ సమేత మల్లికార్జునుడు నందివాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమివ్వగా, మహాసరస్వతి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం క్షేత్ర పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి శివ దీక్షాశిభిరాల వద్ద వీరాచార సంప్రదాయాన్ని అనుసరించి భక్తులచే వీరాచార విన్యాసాలు, అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలు నిర్వహించారు. నేడు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 10గంటలకు పంచాంగ శ్రవణం, సాయంత్రం 5 గంటలకు రథోత్సవం, రాత్రి అమ్మవారు రమావాణి సేవిత రాజరాజేశ్వరిగా దర్శనమివ్వనున్నారు.

శ్రీశైలంలో ప్రభోత్సవంలో పాల్గొన్న భక్తులు



ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

- ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి
- జెండా ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కర్నూలు అర్బన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం, కలెక్టరేట్ ఎదుట ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తిక్కారెడ్డితో పాటు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, 'కుడా' చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ నివాళి అర్పించారు. పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ జెండాను ఎగురవేశారు. నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ టీడీపీని నందమూరి తారక రామారావు స్థాపించిన నాటి నుంచి ఎందరో కార్యకర్తలు పార్టీ జెండా మోస్తూనే ఉన్నారని, అలాంటి వారందరికీ పార్టీ తప్పక ఒక భరోసా ఇస్తోందని అన్నారు. ఎంపీ బస్తిపాటి మాట్లాడుతూ తన లాంటి సామాన్యుడిని ఎంపీ సీటు ఇవ్వడం టీడీపీకే సాధ్యమైందని అన్నారు. సోమిశెట్టి మాట్లాడుతూ పార్టీ ఈ రోజు ఈ స్థాయిలో ఉందంటే కార్యకర్తలు, నాయకులకు ఇచ్చే గౌరవం, వారి నుంచి సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పార్టీని బలోపేతం చేయగల సత్తా ఉన్న నాయకుడైన చంద్రబాబుకే సాధ్యమని అన్నారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ పార్టీ కోసం విశ్వాసంతో పనిచేసే నాయకులు, కార్యకర్తలకు అధిష్టానం గుర్తింపు ఇస్తోందని అన్నారు. కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ అధినేత అడుగు జాడల్లో పయనించినప్పుడే పార్టీ ఎదుగుదలతో పాటు ఈ చెట్టు నీడన ఎందరో నాయకులు, కార్యకర్తలు ఫలాలు తింటున్నామని చెప్పడానికి జిల్లాలో వచ్చిన పదవులే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో పలు కార్పొరేషన్‌ల డైరెక్టర్లు పోతురాజు రవికుమార్, నంద్యాల నాగేంద్ర, ధరూర్ జేమ్స్, రాష్ట్ర కార్యదర్శులు వై. నాగేశ్వరావు యాదవ్, వాహిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు అబ్బాస్, నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కేవీ సుబ్బారెడ్డి, కార్పొరేటర్ కైపా పద్మలతారెడ్డి, కేఈ జగదీష్, చంద్రకాంత్, మల్లెల పుల్లారెడ్డి, హనుమంతరావు చౌదరి, పేరుపోగు రాజు తదితరులు పాల్గొన్నారు.



కేక్ తినిపించుకుంటున్న ప్రజాప్రతినిధులు, నాయకులు





ఉగాది పురస్కారాలకు సాహితీవేత్తల ఎంపిక 8



తుంగభద్ర

సాహిత్యం






'నా...గుండె సవ్వడి!' కవితా ధ్వని

కర్నూలు కల్చరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): 'విలుకాడి గురి లక్ష్యం వైపు...విజేత గురి గమ్యం వైపు...విజయం సాధిస్తే నింగిలో మెరుపు...' అంటూ యువతను చైతన్యవంతులుగా తీర్చిదిద్దే కవిత్వం 'నా...గుండె సవ్వడి!' కవితా సంకలనం రచయిత కొప్పుల ప్రసాద్. వృత్తిరీత్యా ఆయన కళాశాల ఉపన్యాసకులు. కవిగా, భావకుడిగా, పదేళ్ల ఆయన కవితా ప్రపంచం చాలా విశాలమైనది. 'నా...గుండెల సవ్వడి!'లోని కవితన్నీ మరో శ్రీశ్రీని గుర్తుకు తెప్పిస్తాయి. కవిని శ్రీశ్రీ ఆవహించి రాయించాడేమో అన్న స్ఫూర్తితో కవితలన్నీ వేటికవే నిలుస్తాయి. విప్లవ, అభ్యుదయ, చైతన్య గీతకలుగా ఈ కవితలు నిలిచిపోతాయి. 'ఆవేశం ఆయుధంగా మార్చుకో... నీ భవితకు దిక్సూచిలా చేర్చుకో...నీపై వచ్చే నిందలన్నీ తాత్కాలికమే...గెలిచి చూపించు నీ ఆధిపత్యాం..తనువు రక్తమాంసం నీకొక సైన్యం...నింగిని శాసిస్తావు...సముద్రాన్ని ఈదేస్తావు..కొండను తొలిచి కోటలనే నిర్మిస్తావు...అంటూ ఓ యువతా తెలుసుకో గెలుపు సత్యం అన్న కవితా శీర్షికలో యువతలో సచేతన భావాలను నింపుతాడు. వారికి ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాడు. నా సంతకం అనే శీర్షికతో ఉన్న మరో కవితలో చీకటి రాత్రి విశాలమైన నింగిలో...అమావాస్య రోజు చుక్కల మెరుపుల్లా....ముత్యాల తలంబ్రాల ఆకారంలో...దిక్కుల అంచున నుంచీ సాగాలి నా సంతకం..అంటారు. ప్రపంచ శాంతి కపోతమై ఎగరాలి అనే మరో శీర్షికతో రాసిన కవితలో 'కొత్త స్వర్ణలోకం కోసం తపిస్తూ...యుద్ధాలు లేని స్థలాలను గుర్తిస్తూ...దుఃఖపు కన్నీళ్లను తుడిచేందుకు సహనంతో శాంతి పర్వం నెలకొల్పాలి...' అంటారు. అలాగే ఏళ్ల చరిత్రలో రక్తపు మరకలు...తొలగించేందుకు ఎన్ని జెండాలు దేశాల నెత్తిపై ఎగురుతున్నా...మానవత్వపు సువాసనలు వ్యాపించడం లేదు...బంగారపు పంటలో కలుపు మొక్కలు చూస్తున్నాం...ఏదేమైనా నిరంతరం రగులుతూనే ఉంది మనసు...ఆవేశపు వేడిని కన్నీళ్లు చల్ల పరచడం లేదు' అంటారు. ఇలా అనేక కవితా విస్ఫోటనాల కూర్పే 'నా...గుండె సవ్వడి!' అలాగే తన గురించి 'అలసిన వేళ అక్షరాలు నెమరేస్తూ...నా మనసు తెల్లని కాగితం...అందులో రాసుకున్న జ్ఞాపకాల చిట్టా...అందులో ఆనందం వెతుక్కుంటాను. నా ఊహలకు రెక్కలు తొడిగి, గాలి కదలికల్లో ఆకారం చూస్తూ...కనపడని వస్తువుకు అక్షరం జోడించి...నలుగురి కళ్లముందు కవితాక్షరాలు జాలువారుస్తాను. ఈ కవితా సంకలనంలోని కవితలన్నీ యువతలో స్ఫూర్తిని, భావ కవుల్లో ప్రేరణనీ, పెద్దవాళ్లకు వేదాంత సారాన్ని అందించేలా నిలుస్తాయి. అన్ని ప్రముఖ పుస్తక విక్రయశాలల్లో ఈ పుస్తకం లభిస్తుంది.



- నాగకుమార్ పేలాల
విశ్రాంత ప్రిన్సిపాల్,
సాహిత్య పరిశోధకుడు,
కర్నూలు.

ఉగాది సంబరాలు



తెలుగు వెలుగులకు ఆది ఉగాది
యుగ యుగాల సంస్కృతి పరంపరను
చాటి చెబుతున్న కొత్త సంవత్సరాది..

కూహూ అంటూ కోయిల గీతం...
నవ ఉషోదయానికి స్వాగతం
కొత్త సంవత్సరపు తొలి కిరణం
ఏడాదంతా మనకు కావాలి ఆనంద
తరంగం

ఇంటి గుమ్మాలకు కట్టిన మామిడి
తోరణం
వాటిపై అలంకరించిన బంతిపూల
హారం
ఉగాది లక్ష్మికి హృదయ పూర్వక
స్వాగతం
ఇంటిల్లపాదికీ కలిగించెనే ఆనంద
నందనం

తీపి, చేదు, కారం, ఉప్పు, వగరు,
పులుపుల
షడ్రుచుల సమ్మేళనం...
ఉగాది పచ్చడి చెప్పెను
జీవితంలో కష్టసుఖాల
సారాంశం
ఇదే యుగాలుగా ఉగాది
తీసుకువచ్చే సందేశం

పట్టు చీరెతో అమ్మ
పంచెకట్టుతో నాన్న
భుజంపై కొత్త కండువా వేసుకున్న
తాతయ్య
బోసినవ్వులతో మురిసే నానమ్మ...
పరికిణీలో అక్కయ్యల ఆటపాటలు...
కొత్త దుస్తులతో తమ్ముళ్ల క్రీడా
సంబరాలు

కొత్త సంవత్సరం అందరికీ ఇవ్వాలి
నూతన యశస్సులు
అందరి అంతరంగాల్లో విరబూయాలి
సంతోషాలు
ప్రపంచమంతా పరిఢవిల్లాలి శాంతి
సౌభ్రాతృత్వాలు
ఇవి ధనశ్రీ హృదయపు కొత్త ఉగాది
పలుకులు...!



- ధనశ్రీ, 8వ తరగతి, మాంటిస్సోరి ఎ.క్యాంపు పాఠశాల, కర్నూలు.



కవితలకు ఆహ్వానం

'యువకలం' శీర్షికకు యువకవుల నుంచి 15 లైన్లకు మించకుండా కవితలను ఆహ్వానిస్తున్నాం. కవితలను పంపవలసిన చిరునామా... **'యువకలం' శీర్షిక, ఆంధ్రజ్యోతి (దినపత్రిక), ఇండస్ స్కూల్ పక్కన, గుత్తి రోడ్, పందిపాడు గ్రామం, కర్నూలు.**

సిరి మల్లె

- కేజీ ధర రూ.750
- ఒక రోజులో 100 కేజీల దిగుబడి
- వారం రోజులకే రూ.2 లక్షల ఆదాయం
- లాభాలు గడిస్తున్న కౌలు రైతు ఫయాజ్



మల్లెపూలు

చాగలమర్రి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఉగాది పండుగ సందర్భంగా మల్లెపూల ధర కొండెక్కింది. వారం రోజుల నుంచి సాధారణంగా ఉన్న ధర ఒక్కసారిగా కేజీ రూ.750 చేరింది. దీంతో రైతులకు మల్లెలు సిరులు కురిపిస్తున్నాయి. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన కౌలు రైతు ఫయాజ్ మల్లెపూల సాగులో రికార్డు సాధించి ఆదర్శంగా నిలిచాడు. రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని మల్లెపూల తోట సాగు చేశాడు. రెండెకరాలకు రూ.లక్ష పెట్టుబడి పెట్టాడు. ఒకే రోజు 100 కేజీలకు పైగా మల్లెపూలు కోతకు వచ్చాయి. కేజీ రూ.750 పలకడంతో దాదాపు రూ.లక్ష ఆదాయం వచ్చింది. వారం రోజుల్లో రూ.3 లక్షల దాక వచ్చింది. కౌలు, కూలీలు పోను రూ.లక్ష ఆదాయం వచ్చింది. కష్టానికి తగ్గ ఫలితం వచ్చిందని కౌలు రైతు ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. దిగుబడి తక్కువగా ఉన్నా ధర ఉండటంతో మంచి ఆదాయం వచ్చిందని అన్నారు. వైరస్ వల్ల పంట దెబ్బతిని దిగుబడి తగ్గినా ధర ఆశించిన స్థాయిలో ఉండటంతో మంచి ఆదాయం వచ్చిందని అన్నారు.



మల్లెపూలతో కౌలు రైతు ఫయాజ్

సాహితీవేత్తలకు ఉగాది పురస్కారాలు

నేడు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పురస్కారాల అందజేత

కర్నూలు కల్చరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా సాహితీరంగంలో ఇద్దరికి రాష్ట్రస్థాయి ఉగాది విశిష్ట పురస్కారాలు వరించాయి. కర్నూలుకు చెందిన చారిత్రక పరిశోధక నవలా రచయిత ఎస్‌డీవీ అజీజ్, బాలల సాహితీవేత్త, కథా రచయిత డాక్టర్ ఎం. హరికిషన్ ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు. రాష్ట్ర దేవదాయ శాఖ, పర్యాటక శాఖ, భాషా సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో, విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఉదయం 9 గంటలకు జరిగే విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కుమార్ చేతుల మీదుగా వీటిని అందజేయనున్నారు.

చారిత్రక పరిశోధన రచయిత ఎస్‌డీవీ అజీజ్...



కర్నూలుకు చెందిన ప్రముఖ చారిత్రక నవలా రచయిత ఎస్‌డీవీ అజీజ్ 1964 ఆగస్టు 11న జన్మించారు. 1980 నుంచీ సుమారు 45 ఏళ్లుగా సాహిత్య రచన చేస్తున్నారు. జిల్లాకు చెందిన చారిత్రక అంశాలను ఆయన పరిశోధన చేసి రాసిన నవలలు ప్రశంసలు అందుకున్నాయి. అలా ఆయన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, కర్నూలు నవాబు గులాం రసూల్ ఖాన్ బ్రిటీషు వారిపై పోరాటం, హైదరాబాదు నవాబుపై తిరుగుబాటు చేసిన తుర్రేబాజ్‌ఖాన్, మహాదాత బుడ్డా వెంగళరెడ్డి, కృష్ణదేవరాయల పాలనలో జిల్లా పరిస్థితి, జిల్లాలో మహాత్మా గాంధీ పర్యటనలు వంటి అంశాలతో కూడిన నవలలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి. అజీజ్ రాసిన అనేక రేడియో చారిత్రక నాటకాలు కూడా జాతీయ స్థాయిలో బహుమతులు అందుకున్నాయి. భారతదేశంలో స్త్రీ (ఆదిమ కాలం నుంచీ ఆధునిక కాలం వరకు), శ్రీకృష్ణదేవరాయలు, వంటి పరిశోధన గ్రంథాలను వెలువరించారు. మనస్విని, వజన, శిథిల శిల్పాలు, హరిణి, వైశాలి నవలలు రాశారు. ఆరుకు పైగా కథా సంపుటాలు వెలువరించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచీ 2007లో కందుకూరి పురస్కారం, 2017లో తెలుగు యూనివర్శిటీ కీర్తి పురస్కారం, 2018లో హీరాలాల్ స్మారక పురస్కారం, 2019లో టీజీవీ కళాక్షేత్రం పురస్కారాలతోపాటూ వరుసగా 2023 వరకు వివిధ సాహితీ సంస్థల పురస్కారాలు అందుకున్నారు.


బాలల సాహిత్యంలో చేయి తిరిగిన రచయిత డాక్టర్ ఎం. హరికిషన్...



బాల సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక శైలితో రాణిస్తున్నారు కర్నూలుకు చెందిన ప్రముఖ బాలల సాహితీవేత్త, కథా రచయిత డాక్టర్ ఎం. హరికిషన్. వృత్తిరీత్యా ఉపాధ్యాయునిగా భావి బాలల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న ఆయన సాహిత్యపరంగా సామాజిక సమస్యల్ని పరిష్కరించడం కోసం, సమాజంలో చైతన్యాన్ని పెంపొందించడం కోసం సాహిత్యాన్ని సాధనగా చేసుకున్నారు. సాహిత్య ప్రయోజనం ఆనందం కలిగించడమే కాదు, సామాజిక స్పృహ పెంపొందించడం అని నమ్మే ఆయన నేడు సోషల్ మీడియాలోనూ తనదైన రీతిలో కథా రచన సాగిస్తున్నాడు. 1972లో నాటి కర్నూలు జిల్లా పాణ్యంలో కృష్ణవేణమ్మ, హుసేనయ్య దంపతులకు జన్మించిన ఆయన కర్నూలులో డిగ్రీ విద్యాభ్యాసం పూర్తిచేసి, నాటి కర్నూలు పీజీ సెంటర్‌లో 'ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి కథలు - సామాజిక దర్శనం' అనే అంశంపై డాక్టరేట్ పట్టా పొందారు. ప్రస్తుతం కోడుమూరు మండలం, అమడగుంట్లలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న హరికిషన్ పీజీలో అధ్యాపకుడు, కథా రచయిత అయిన డాక్టర్ తుమ్మల రామకృష్ణ సాహచర్యంతో సాహిత్యంపట్ల ఆసక్తి పెంచుకున్నారు. 1997లో తొలికథ 'పడగనీడ' ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితం అయింది. దాంతో మరింత ఉత్సాహంతో కథలకు శ్రీకారం చుట్టారు. 13 కథలతో బాలసాహిత్యంలో 'మాయమ్మ రాచ్చసి', 22 కథలతో సామాజిక అంశాలతో 'కందనవోలు కథలు' రాశారు. బాలల కోసం ఆయన 30కి పైగా కథా సంపుటాలు వెలువరించారు. కర్నూలు బుక్‌ట్రస్టు పేరుతో ఒక ప్రచురణ సంస్థను నెలకొల్పి అనేక పుస్తకాలు ప్రచురిస్తున్నారు.

నంద్యాల కళాకారుడికి కళారత్న పురస్కారం

పలు నాటకాలు, సినిమాలు, సీరియల్స్‌లో నటించిన ఎస్ఆర్ఎస్ ప్రసాద్




నంద్యాల కల్చరల్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది పండుగ సందర్భంగా సాహిత్య, కళా రంగాలలో ప్రతిభగల కళాకారులను, సాహితీవేత్తల కృషిని గుర్తించి కళారత్న హంస ఉగాది పురస్కారం ప్రదానం చేస్తోంది. ఈ సంవత్సరం నంద్యాలకు చెందిన కళాకారుడు ఎస్ఆర్ఎస్ ప్రసాద్‌ను ఎంపిక చేశారు. ఆయనకు అత్యంత ప్రతిష్టాత్మక కళారత్న హంసను ప్రదానం చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం 50వేల రూపాయల నగదు, హంస పురస్కార పత్రం, ప్రముఖుల చేతుల మీదుగా శాలువా కప్పి సర్టిఫికెట్ ప్రదానం విజయవాడలో ఆదివారం జరిగే సభలో ప్రదానం చేస్తారు. ఎస్ఆర్ఎస్ ప్రసాద్ 40 సంవత్సరాలుగా నాటక రంగంలో కొనసాగుతూ నాటక రంగ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాల్లోనే కాకుండా విదేశాల్లో సైతం నాటక ప్రదర్శనలు ఇచ్చి ఎంతో గుర్తింపు తెచ్చుకొని ఎన్నో అవార్డులు రివార్డులు లెక్కకుమించి సన్మానాలు పొందారు. గతంలో నంది అవార్డుతో పాటు, 50కి పైగా నాటికలు, 300కి పైగా నాటక రంగంలో బహుమతులు పొంది, 40సంవత్సరాలుగా విశేషంగా నాటక రంగ అభివృద్ధికి కృషి చేశారు. ఈ సందర్భంగా న్యాయశాఖమంత్రి ఎన్ఎండి ఫరూర్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే మాజీమంత్రి భూమా అఖిల ప్రియ, నంద్యాల కళారాధన అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్‌రావు, టీడీపీ నాయకులు రామచంద్రారావు, ఏవీఆర్ ప్రసాద్ తదితరులు హర్షం ప్రకటించారు.

నాటక రంగ సేవల్లో పత్తి ఓబులయ్య



కర్నూలు కల్చరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కర్నూలుకు చెందిన విశ్రాంత ప్రిన్సిపాల్ నంది అవార్డు గ్రహీత పత్తి ఓబులయ్యకు రాష్ట్ర స్థాయి ఉగాది కళారత్న (హంస అవార్డు) పురస్కారం లభించింది. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జే.పుల్లలచెరువు గ్రామంలో 1952 జనవరి 1న రైతు కుటుంబంలో జన్మించిన పత్తి ఓబులయ్య తిరుపతిలో ఎంఏ విద్వాన్ (తెలుగు) పూర్తి చేశారు. అనంతరం కర్నూలు చేరుకుని 1980 నుంచి 2005 వరకు తెలుగు అధ్యాపకునిగా పని చేశారు. 2005 నుంచి 2010 వరకు సెయింట్ మేరీస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదవి విరమణ చేశారు. ఆయన తొలుత సాంఘిక నాటకాలపై దృష్టి పెట్టారు. 2002 నుంచి ఇప్పటి వరకు టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. 1999 నుంచి 2020 వరకు జిల్లా సాంస్కృతిక మండలి సభ్యునిగా కొనసాగారు. ఆయన దర్శకత్వం వహించిన పులిస్వారి నాటకం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 150 పైగా ప్రదర్శనలు చేశారు. ఈ నాటకం ఆనాటి శాసనసభ కమిటీ అభినందనలు కూడా అందుకుంది. అలాగే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితకథపై సైరా అను నాటకాన్ని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉగాది వేడుకల రోజున కళారత్న బిరుదుతో సత్కరించనుంది.

బెట్టింగ్ ఊబిలో క్రికెట్ ప్రియులు



- ఐపీఎల్ ఆట.. కొందరికి కాసుల పంట
- ఆన్‌లైన్ యాప్‌లతో నష్టపోతున్నవైనం
- జిల్లాలో ఎంతో మంది బాధితులు

ఆదోని, మార్చి 29(ఆంధ్రజ్యోతి) : ఆదోని పట్టణంలోని గణేష్ సర్కిల్‌కి చెందిన ఒక యువకుడు బెట్టింగ్‌లకు అలవాటు పడి డబ్బులు పోగొట్టుకున్నాడు. స్నేహితుల నుంచి, ఆన్‌లైన్ యాప్‌ల్లో రూ. లక్షల్లో అప్పులు తీసుకొని మరీ బెట్టింగ్‌ల్లో పెట్టాడు. చివరకు అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆదోని మండలానికి చెందిన ఓ విద్యార్థి తిరుపతిలోని ఓ యూనివర్సిటీలో బీటెక్ సెకండియర్ చదువుతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగులు, క్రికెట్ గేమ్స్, పందేలకు బానిసై అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చేందుకు యాప్‌ల ద్వారా లోన్‌లు తీసుకుని మరింత నష్టాల ఊబిలో కూరుకుపోయాడు. ఈ విషయం తల్లిదండ్రులకు తెలిసిపోవడంతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆదోని మండలం, కర్ణాటక సరిహద్దు ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఇటీవల పట్టణంలో స్థానిక లాడ్జిలో మహిళతో ఉండి ఆన్‌లైన్ జూదం ఆడుతుండగా ఓ కానిస్టేబుల్ తమ పోలీస్ స్టేషన్ పరిధి కాకపోయినా సమాచారం తెలుసుకొని నేరుగా పట్టుకున్నట్లు సమాచారం. వారి దగ్గర పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేయగా చివరికి రూ. 3 లక్షలు సెటిల్మెంట్ చేసుకొని వెళ్లిపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇట్లా తెలిసినవి కొన్నే ఇలాంటి సంఘటనలు ఆదోనిలో అనేకం.

- క్రికెట్ క్రీడాభిమానులను ఉర్రూతలూగించే ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియం లీగ్) ప్రారంభమైంది. రెండు నెలలకు పైగా సాగే ఈ సంగ్రామాన్ని కొందరు వినోదం కోసం చూస్తుంటారు. మరికొందరు సలభంగా ఆదాయం సంపాదించే వనరుగా భావిస్తున్నారు. బంతి బంతికీ బెట్టింగ్ పెట్టి డబ్బు సంపాదించాలని అత్యాశ పడుతున్నారు.
- వినోదం కోసం చూసి అప్పుల ఊబిలో చిక్కుకొని చేసిన అప్పులు తీర్చలేక చివరకు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు గతంలో ఎన్నో చోటుచేసుకున్నాయి.

ప్రధానంగా యువతే ఇందులో బాధితులుగా మారుతున్నారు. గతంతో ఐపీఎల్ క్రికెట్ క్రీడలకు సంబంధించి పట్టణాల్లోనే సాగే బెట్టింగ్‌లు... నేడు సెల్ ఫోన్ పుణ్యమా అని పల్లెలకూ పాకింది. కొన్నేళ్ల కిందట అందరూ ఓ చోట కూర్చుని పందేలు కాసేవారు. తర్వాత కాలంలో పెద్ద మొత్తంల్లో బెట్టింగ్‌లు జరిగేటప్పుడు బుకీల పేర్లు వినిపించేవి. ప్రస్తుతం చాలా వరకు ఆన్‌లైన్‌లో ఐపీఎల్ మ్యాచ్‌ల బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. యువత పలు యాప్‌లో పందేలు కాస్తూ అప్పుల వలయంలో చిక్కుకుంటున్నారు. అప్పులు తీర్చేందుకు ఆస్తులు అమ్మి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.. అధిక మొత్తానికి ఆశపడి జిల్లాలో కొంతమంది యువకులు బెట్టింగ్ యాప్‌ల మాయలో పడి కుటుంబ సభ్యులకు తెలియకుండా అప్పు చేసి పెట్టుబడి పెడుతున్నారు. తక్కువ పెట్టుబడికి అధిక మొత్తం వస్తుందని ఆశపడి ఆన్‌లైన్‌లోని యాప్‌ల ద్వారా బెట్టింగ్‌లు కాస్తున్నారు. ప్రారంభంలో రూపాయికి రూపాయి లాభం రావడంతో క్రమేణా అధికమొత్తంలో పెట్టుబడి పెడుతున్నారు. ఆన్‌లైన్‌లోనే నగదు బదిలీ చేస్తున్నారు. కొంతకాలం తర్వాత నష్టాలు ఎదుర్కొని ..తాము మోసపోయామని గ్రహించి లబోదిబోమంటున్నారు. పెట్టుబడి సొమ్ము పోవడమే కాకుండా బకాయి ఉన్నట్లు యాప్‌ల బుకీల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్ తట్టుకోలేక సతమతమవుతున్నారు. ఈ క్రమంలో పరువు పోయిందనే ఉద్దేశంతో కొంతమంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. యువత ఈజీ మనీకి అలవాటుపడటంతోనే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. పరువు పోతుందనే ఉద్దేశంతో ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనుకంజవేస్తున్నారు.



పందేల జోలికెళ్లొద్దు



ఐపీఎల్ పోటీలు వినోదాత్మకంగా సాగాలి తప్ప పందేలు జోలికి పోకూడదు. బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలి. ఒక్కసారి ఆ ఊబిలో దిగితే చాలు...పైకి రావటం కష్టం. ఇలాంటి యాప్‌లు, పందేలు కాస్తే కఠిన చర్యలు తప్పవు.

- హేమలత, డీఎస్పీ, ఆదోని

కోడ్ భాషను ఉపయోగిస్తూ...

బెట్టింగ్‌కు పాల్పడే వారు ఇతరులకు అర్థం కాకుండా కోడ్ భాష ఉపయోగిస్తున్నారు. కోడ్‌ల ప్రకారం బెట్టింగ్‌లు పెడుతున్నారు. వారు గెలిస్తే డబ్బు ఎలా ఇవ్వాలో ముందే మాట్లాడుకుంటారు. ఎక్కువగా ఆన్‌లైన్, సెల్‌ఫోన్‌ల ద్వారా తమ పని కానిచ్చేస్తున్నారు. ఎవరితో బెట్టింగ్ చేయదల్చుకున్నారో వారితో ఆన్‌లైన్, సెల్‌ఫోన్ ద్వారా బెట్టింగ్ చేస్తున్నారు.

టాస్ వేసిన దగ్గరి నుంచి

గతంలో క్రికెట్ బెట్టింగ్ గెలుపోటములపై ఎక్కువగా నడిచేది. కానీ ఇప్పుడు ఆటలో టాస్ నుంచి మొదలుకొని బంతి బంతికీ ఒక రేటు ఉంటుంది. ఈ బంతి బౌండరీ దాటుతుందని, సిక్స్ కొడుతాడని, ఫలానా ఆటగాడు ఇంత స్కోర్ చేస్తాడని, బౌలర్ వికెట్ తీస్తాడని ఇలా రకరకాలుగా పందేలు కాస్తుంటారు. చెప్పినట్లు జరిగితే అతను వేసిన సందెంపై మూడు రెట్లు అదనంగా వస్తుంది. ఏజెంట్ల ద్వారా జరిగే బెట్టింగ్‌లు కూడా ఇంచుమించు ఇలాగే ఉంటాయి. ఇందులో బెట్టింగ్ కాసిన వ్యక్తి గెలిస్తే అతనికి రెండు రెట్లు అదనంగా చెల్లిస్తారు.

బెట్టింగ్ ఎలా నిర్వహిస్తారంటే

ఈ ఐపీఎల్ మ్యాచ్ జరిగే వాటిలో బెట్టింగ్ రకరకాలుగా జరుగుతున్నది. కొంతమంది గ్రూపులుగా ఏర్పడి బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. మరికొంత మంది మధ్యవర్తి సాయంతో బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. మ్యాచ్ అయిపోగానే వారి వారి బెట్టింగ్‌లలో ఎవరికి ఎవరు ఎంత ఇవ్వాలో చివరికి లెక్క చూసుకుంటున్నారు.

- **నిందితులపై కన్నేస్తే..:** బెట్టింగ్ కేసుల్లో అరెస్టు అయిన నిందితులపై పోలీసులు ఓ కన్నేస్తే కొంతవరకు ఈ బెట్టింగ్‌ను అడ్డుకోవచ్చు. మధ్యవర్తులుగా వ్యవహరించే బుకీల కార్యకలాపాలపైన కూడా దృష్టి సారించాలి. లోతుగా విచారిస్తే సూత్రధారులెవరో స్పష్టంగా తెలుస్తుంది. అవసరమైె పక్షంలో యాప్ నిర్వాహకులపైన కూడా కేసులు నమోదు చేయాలి.



స్వాధీనం చేసుకున్న నగదు (ఫైల్)

మహానందిలో దుకాణాల వేలంలో రగడ


గొడవ పడుతున్న ఇరు పార్టీల మద్దతుదారులు

ఏడుగురిపై కేసు నమోదు

బహిరంగ వేలాల్లో ఘర్షణకు పాల్పడ్డ ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామ్మోహన్‌రెడ్డి శనివారం రాత్రి తెలిపారు. బహిరంగ వేలాల్లో అల్లర్లకు పాల్పడి వేలం పాటలో పాల్గొన్న భవనాశి రమణయ్యపై దాడి చేసిన మహానందికి చెందిన సుబ్బరామయ్యతో పాటు అతని సోదరులు ముగ్గురు. మరో ముగ్గురు వ్యక్తులపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

మహానంది, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో ఏడాది పాటు కొబ్బరి చిప్పలు పోగు చేసుకోవడం, మరుగుదొడ్ల నిర్వహణ వేలంలో రూ.27.50 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అలాగే ఆలయ పరిసరాల్లోని షాపులతో పాటు ఖాళీ స్థలాలకు మూడు సంవత్సరాల కాల పరిమితి కింద శనివారం బహిరంగ వేలాలను స్థానిక పోచా విశ్రాంతి భవనంలో నిర్వహించారు. ఉదయం నిర్వహించిన బహిరంగ వేలాల్లో భక్తుల కొబ్బరి చిప్పలు ఏడాది పాటు పోగు చేసుకొనే హక్కును మహానందికి చెందిన రాజ లింగేశ్వరయ్య రూ. 18, 9, 999 సీల్ టెండర్ ద్వారా దక్కించుకున్నారని ఈవో చెప్పారు. అలాగే బీఎస్ఎన్ ఎల్ కార్యాలయం పక్కన ఉన్న మరుగుదొడ్ల నిర్వహణను సి. మహేశ్వరయ్య రూ.9,40,000 దక్కించుకొన్నట్లు ఈవో తెలిపారు. అయితే ఆలయ పరిసరాల్లోని షాపులకు నిర్వహించిన బహిరంగ వేలాల్లో చాలా మంది వ్యాపారులు ధరావత్తు చెల్లించి పోటీలో పాల్గొనడంతో పోటీ పెరిగింది. దీంతో తీవ్ర ఉద్రిక్తత మధ్య షాపులకు వేలాలు జరిగాయి. ఏఈవో యర్రమల్ల మధు పర్యవేక్షకుడు శశిధర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు సుబ్బారెడ్డి, మల్లికార్జునయ్య, నీలకంఠరాజు, నాగమల్లయ్య పాల్గొన్నారు.

టీడీపీ మద్దతుదారులపై వైసీపీ నాయకుల దాడి హేయమైన చర్య

సామరస్యంగా మహానందిలో జరుగుతున్న షాపుల బహిరంగ వేలాల్లో వైసీపీ నాయకులు బహిరంగ వేలాల్లో పాల్గొన్న టీడీపీ మద్దతుదారులపై దాడి చెయ్యడం హేయమైన చర్య అని కేసీ కెనాల్ అధ్యక్షుడు బన్నూరి రామలింగారెడ్డి అన్నారు. దీనిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

కారు బీభత్సం.. ఏడుగురికి గాయాలు


దుకాణంలోనికి దూసుకెళ్లిన కారు

కర్నూలు క్రైం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గాయత్రీ ఎస్టేట్ సమీపంలో టీడీపీ కార్యాలయం పక్కన కారు అదుపు తప్పి బీభత్సం సృష్టించింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డా.ఉమామహేశ్వరెడి తన కారులో శనివారం సాయంత్రం సి.క్యాంపు వైపు వెళ్తున్నారు. టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకోగానే కారు అదుపు తప్పి ముందున్న ఓ ఆటోను, రెండు స్కూటీలను, ఓ బైక్‌ను ఢీకొట్టి పక్కనే ఉన్న భక్షాల సెంటరు దుకాణంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కాశీవిశ్వనాథ్, లక్ష్మీనారాయణ, అబ్దుల్లాతో పాటు మరో నలుగురికి గాయాలయ్యాయి. వీరందరినీ చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు అన్వేషిస్తున్నారు.

తొక్కిసలాటలో 140 గొర్రెల మృతి

పగిడ్యాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన పగిడ్యాల మజార గ్రామమైన ఆంజనేయనగర్ సమీపంలో గొర్రెలు తొక్కిసలాటలో శనివారం 140కి పైగా గొర్రెలు మృతి చెందినట్లు బాధితులు మోహన్, సుధాకర్, బాలస్వామి తెలిపారు. వివరాలివీ.. తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం సగినేనిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు సుమారు 900 గొర్రెలను మేత కోసం జనవరి నెలలో పగిడ్యాలకు వచ్చారు. పగిడ్యాల చుట్టు పక్కల గ్రామాలలోని పంట పొలాలలో జీవాలను మేపుకుంటు ఉండేవారు. రోజులాగే గొర్రెల మందను తీసుకొని ఆంజనేయనగర్ గ్రామ సమీపంలోని కేసీ కాలువ వెంట వెళ్లారు. సాయంత్రం కేసీ కాలువ నుంచి సమీపంలోని పొలాలలోకి మందను తీసుకొని సుజాత అనే కాపరి వెళ్తుండగా ప్రమాదవశాత్తు కింద పడటంతో గొర్రెలు భయంతో పరుగులు తీస్తూ తొక్కిసలాడటంతో సుమారు 140 గొర్రెలు మృతి చెందాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 20 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని చెప్పారు. పశుసంవర్థకశాఖ ఏడీ రామంజులునాయక్, పగిడ్యాల పశువైద్యాధికారి శృతి కీర్తి చేరుకొని బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మృత్యువాతపడిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించారు.


మృతిచెందిన గొర్రెలను పరిశీలిస్తున్న పశు వైద్యాధికారులు

గ్రీవెన్స్ అభ్యంతరాలపై వివరణ

కర్నూలు హస్పిటల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కి సంబంధించిన ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి 29.01.2024 నోటిఫికేషన్‌కు సంబంధించి నాలుగు క్యాడర్ల గ్రీవెన్స్ అభ్యంతరాలపై వివరణను కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కే. చిట్టినరసమ్మ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. మెడికల్ ఫిజిస్ట్, ఓటీ అసిస్టెంట్స్, అనస్థీషియా టెక్నీషియన్, జనరల్ డ్యూటీ అటెండర్ అభ్యర్థుల ఫిర్యాదులను పరిష్కారాలను పూర్తి చేసి Https://kurnool.ap.gov.in మరియు Https://kurnoolmedicalcollege.ac.inలో అప్‌లోడు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వెబ్‌సైట్‌లో చూసుకోవాలని తెలిపారు.

వచ్చే నెల 30లోపు ఈకేవైసీ చేసుకోవాలి

కర్నూలు కలెక్టరేట్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రేషన్‌కార్డులో ఉన్న సభ్యులు ఈకేవైసీ పూర్తి కానివారు ఏప్రిల్ 30లోపు ఈకేవైసీ చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా జిల్లాలో 2,63,327 యూనిట్లు ఈకేవైసీ పూర్తి చేయలేదన్నారు. ఈకేవైసీ పూర్తి కానీ వ్యక్తి పేరు ఈపోస్ మిషన్‌లో రెడ్ మార్కులో ఉంటుందన్నారు. ఈ వ్యక్తి ఎండీయూ వద్ద కానీ, డీలర్ల వద్ద కానీ ఈకేవైసీ చేయించుకోవచ్చన్నారు.

మనస్తాపంతో వృద్ధురాలి ఆత్మహత్య

ఉయ్యాలవాడ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మనస్తాపంతో వృద్ధురాలు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన మండలంలోని ఆర్.జంబులదిన్నె గ్రామంలో శనివారం ఉదయం చోటు చేసుకున్నది. ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గజ్జల శివనాగమ్మ(82)కు సంతానం లేదు. వృద్ధాప్యంలో తనను ఎవరూ చూసేవారు లేరని ఆవేదనకు గురైయ్యేది. దాంతోనే ఇంట్లో ఉన్న రెండు స్తంభాలకు అడ్డంగా చీర కట్టి, మరో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఆమె తమ్ముడు చిట్టెపు వెంకటేశ్వరరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

శ్రీశైలం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలో పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు సీఐ జి. ప్రసాదరావు తెలిపారు. వివరాలిలు.. శనివారం మధ్యాహ్నం శ్రీశైలంలోని వేర్వేరు ప్రదేశాల్లో కర్ణాటకకు చెందిన 24 మంది పేకాట ఆడుతుండగా డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. వీరి నుంచి రూ. 62,370 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

కోవెలకుంట్ల: పట్టణంలోని పలు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశామని పట్టణ సీఐ హనుమంతనాయక్ తెలిపారు. ఓ చోట తొమ్మిది మంది నుంచి రూ. 72వేలు, మరోచోట పదిమంది నుంచి రూ. 38,930లు స్వాధీనం చేసుకొని, నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. దాడుల్లో సంజామల ఎస్‌ఐ రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి విక్రేతలు..

కర్నూలు క్రైం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శరీన్‌నగర్‌లో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సీఐ మధుసూదన్‌గౌడ ఆధ్వర్యంలో ఎస్‌ఐ గోపీనాథ్ తన సిబ్బందితో కలిసి దాడులు చేసి గంజాయిని విక్రయిస్తున్న నిందితులు నరసింహులు (చెంచునగర్), రంగనాయకులు (బళ్లారి చౌరస్తా), పవన్ (కల్లూరు), షేక్ ఇస్మాయిల్ (ముజఫర్‌నగర్), క్రిష్ణ (కృష్ణానగర్)లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 2.7 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ సూచించారు. ఎవరైనా మత్తుపదార్థాలు అమ్మినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు తనిఖీలు చేస్తుంటామని తెలిపారు.

వంట ఏజెన్సీకి మెమో జారీ

మంత్రాలయం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలో సూగూరు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీకి అధికారులు మెమో జారీ చేశారు. రుచికరంగా వడ్డించకపోతే ఏజెన్సీని రద్దు చేసి వేరే ఏజెన్సీని నియమిస్తామని ఎంఈవో రాగన్న, ఇన్‌చార్జి హెచ్ఎం వెంకట్రాముడు అన్నారు. 'ఈ అన్నం తినేదెలా?' అన్న శీర్షికతో శనివారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన డీఈవో శామ్యూల్ పాల్ ఆదేశాల మేరకు ఎంఈవోలు మౌనుద్దీన్, రాగన్నలు శనివారం పాఠశాలను పరిశీలించి మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. అనంతరం చందన్ వంట ఏజెన్సీకి మెమో ఇచ్చారు. ఉపాధ్యాయులు రాజశేఖర్, శ్రీనివాసులు, కొండారెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు

కర్నూలు అర్బన్/ కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలకు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది, అలాగే రంజాన్ శుభాకాంక్షలు జిల్లా ప్రజలకు తెలియజేశారు. ఖురాన్ అవతరించిన ఈ పవిత్ర మాసం ఉద్బోధించే ధార్మిక జీవితం సమాజాన్ని ప్రభావితం చేస్తుందని అన్నారు. ఈ పండుగల సందర్భంగా జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు.

నంద్యాల నూనెపల్లె, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జీవితం సుఖ, దుఃఖాల మిశ్రమం అని చెప్పడమే ఉగాది పర్వదినం విశిష్టత అని కలెక్టర్ రాజకుమారి అన్నారు. జిల్లా ప్రజలందరికీ శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు ప్రత్యేకత ఉందని, షడ్రుచుల కలయికతో ఉగాది పచ్చడిని రూపొందిస్తారని, వైద్యపరంగా ఉగాది పచ్చడి వేసవి వ్యాధులనుంచి రక్షణను అందిస్తుందని ఆమె చెప్పారు. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి సిరులపంటలు పండాలని ఆమె ఆకాంక్షించారు.























చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

కర్నూలు కలెక్టరేట్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామంలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా జడ్పీ సీఈవో, డీపీవో, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శనివారం హీట్ వేవ్‌కు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవీ ఫ్లూయిడ్స్, మందులు పీహెచ్‌సీ, సీహెచ్‌సీలలో అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. అలాగే అంబులెన్స్ సర్వీసులను కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జడ్పీ సీఈవో నాసరెడ్డి, డ్వామా పీడీ వెంకటరమణయ్య, అదనపు డీఎంహెచ్‌వో డా.భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఉన్నారు.

సెలవుల్లోనూ రిజిస్ట్రేషన్ సేవలు

కల్లూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఉగాది, రంజాన్ సెలవు రోజుల్లోనూ (30, 31 తేదీల్లో) యథావిధిగా రిజిస్ట్రేషన్ సేవలు అందించనున్నట్లు కల్లూరు, కర్నూలు సబ్ రిజిస్ట్రార్లు బి.ప్రవీణ్‌కుమార్, వరప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తోన్న నేపథ్యంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సేవలు అందుబాటు ఉంటాయన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మెడికవర్ హాస్పిటల్‌లో విచారణ

కర్నూలు హాస్పిటల్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో శనివారం జిల్లా సంచార చికిత్స కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్ రఘు విచారణ చేపట్టారు. రిజిస్ట్రేషన్, వైద్యుల సర్టిఫికెట్లు, ఫార్మసీకి సంబంధించిన సర్టిఫికెట్లను ఆయన పరిశీలించారు. ఎన్టీఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై విచారణ చేశారు. రోగులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఆయన వెంట ఎస్‌వో హేమసుందరం, డెమో శ్రీనివాసులు, ప్రాజెక్టనిస్టు ఖలీల్ ఉన్నారు

ఏఈలకు ప్రత్యేక విధులు

కర్నూలు న్యూసిటీ, మార్చి 29(ఆంధ్రజ్యోతి): నగరంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల నిర్వహణకు ఏఈలకు ప్రత్యేక విధులు కేటాయిస్తూ కమిషనర్ రవీంద్రబాబు ఉత్తర్వులు జారీ చేశారు. అన్న క్యాంటీన్లలో శుభ్రత, భోజన వసతి, సమయ పాలన, ఆహార నాణ్యత, నీటి సరఫరా తదితర విషయాలను అసిస్టెంట్ ఇంజనీర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. క్యాంటీన్‌లో రిజిస్టర్ మెయింటెనెన్స్ తప్పకుండా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్ క్యాంటీన్‌కు ఏఈ భార్గవి, సెట్కూరు కార్యాలయం వద్ద క్యాంటీన్‌కు ఏఈ ఆర్.భానుప్రతాప్, కొండారెడ్డి బురుజు క్యాంటీన్‌కు ఏఈ వైష్ణవి, పరిమళ నగర్ క్యాంటీన్‌కు వి.నాగజ్యోతి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల క్యాంటీన్‌కు ట్రైనీ ఏఈ రామ్మోమన్‌ను నియమించారు.

చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి: సీపీఐ

కర్నూలు న్యూసిటీ, మార్చి 29(ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని సీపీఐ నగర కార్య దర్శి పి.రామక్రిష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ ఎస్. రవీంద్రబాబును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయడంలో అధికారులు వైఫల్యం చెందారన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, గిడ్డమ్మ, బీసన్న, నల్లన్న, కుమార్, రామాంజనేయులు పాల్గొన్నారు.

దాహం తీర్చేందుకే చలివేంద్రాలు

ఓర్వకల్లు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం తహసీల్దార్ విద్యాసాగర్ ప్రారంభించి మాట్లాడారు. దాతలు ముందుకు వచ్చి మండలంలోని ఆయా గ్రామాల్లో బస్టాండులు, ప్రధాన కూడళ్ల లో, ప్రభుత్వ కార్యాలయాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహం తీర్చాలని కోరారు. ఉప తహసీల్దార్ రాజేష్, సర్వే డీటీ షర్మిల రెడ్డి, సర్వేయర్ శంకర్ మాణిక్యం, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

కల్లూరు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. శనివారం కల్లూరు అర్బన్ 19, 20వ వార్డులలో నిర్వహించిన టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథి హాజరై జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కర్నూలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో గౌరు చరిత కేక్ కట్ చేయగా, పార్టీశ్రేణులు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకు న్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, నాగముని, జనార్ధన్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

● 31వ వార్డు షరీన్‌నగర్‌లో టీడీపీ బీసీ యాదవ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, వార్డు ఇన్‌చార్జి శైలజాయాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో రాం బాబు, డాక్టర్ బి.మధు తదితరులు పాల్గొన్నారు. 34, 35 వార్డుల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ జిల్లా కోశాధికారి పియూ. మాదన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. 29 వార్డులో టీడీపీ ఇన్‌చార్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కె.రామకృష్ణ, నరసింహాబాబు, లింగన్న పాల్గొన్నారు.

● కల్లూరు మండలం ఉలిందకొండలో టీడీపీ నాయకుడు ఈవీ. రమణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలను సన్మానించారు. నాయకల్లులో టీడీపీ నాయకుడు వాకిటి మాదేష్ ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే పందిపాడు, దొడ్డిపాడు గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ వేడుకలను టీడీపీ నాయకులు శేఖర్‌చౌదరి, బాషా చేపట్టారు.

కర్నూలు రూరల్: తెలుగుదేశంపార్టీ వ్యవ స్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కర్నూలు మండలం సూదిరెడ్డిపల్లె గ్రామంలో శనివారం ఎమ్మెల్యే దస్తగిరి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వెంకట్రాముడు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

● మామిదాలపాడు గ్రామంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి వై.రామేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందు పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్‌కట్ చేశారు. టీడీపీ నాయకులు మహేశ్వరరెడ్డి, ఆదిత్యరెడ్డి, సుంకులమ్మ, పద్మ పాల్గొన్నారు



హుస్సేనాపురంలో టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మల్లెల జ్యోతి

కర్నూలు అర్బన్: నగరంలోని 8వ వార్డు కార్పొరేటర్ కురవ పరమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కురవ పరమేష్ మాట్లాడుతూ పార్టీ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి.ప్రభా కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవారాజు, భరత్ పాల్గొన్నారు. 48వ వార్డు రోజా వీధి సెంటర్‌లో వార్డు ఇన్‌చార్జి సూరి, మన్సూర్ అలీఖాన్, సీనియర్ నాయకుడు దేవా ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

గూడూరు: గూడూరులో టీడీపీ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరై టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం టీడీపీ ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కె రామాంజనేయులు, టీడీపీ నాయకులు సృజన్, రేమట వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ రేమట సురేష్, పౌలు, నాగప్ప యాదవ్, డాక్టర్ మన్ననబాషా, మన్సూర్ బాషా, చాంద్‌బాషా, కోడుమూరు షాషావలి, విజయ్‌కుమార్, పి.రామాంజనేయులు, రహిమాన్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం: పేదల అభ్యున్నతే టీడీపీ ధ్యేయమని మండల టీడీపీ అధ్యక్షుడు జె సురేష్ అన్నారు. శనివారం గూడూరు మండలం పోన్నకల్ గ్రామంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు సత్యనారాయణ రెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఆర్ ఖానాపురంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు సుమన్ బాబు ఆధ్వరంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు.

కోడుమూరు రూరల్: మండలంలోని అమడగుంట్లలో సర్పంచ్ వరలక్ష్మీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. వెంకటగిరిలో జెండా ఆవిష్కరించిన అనంతరం ఉచిత వైద్యశిబిరం ప్రారంభించారు. వర్కూర్ ఎస్సీ కాలనీలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటగిరి ఎంపీటీసీ సుజాత, యువనాయకుడు రాజు, నారాయణ, చంద్ర అమడగుంట్ల రమేష్, సురేష్, శ్రీనివాసరెడ్డి వర్కూరు రామాంజనేయులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు: మండలంలో పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓర్వకల్లు రచ్చకట్ట వద్ద పార్టీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, నాయకులు రాంభూపాల్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, హుస్సేనాపురంలో టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ సతీమణి, మాజీ సర్పంచు మల్లెల జ్యోతి, గుట్టపాడులో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, గ్రామ సర్పంచు నర్ల మోహన్‌రెడ్డి, పాలకొలనులో సర్పంచు చదువుల సుజాతమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, నన్నూరులో టీడీపీ సీనియర్ నాయకులు విశ్వేశ్వరరెడ్డి, కన్నమడకలలో నాయకులు సుధాకర్‌రావు, లొద్దిపల్లెలో పరమేశ్వరరెడ్డి లు పార్టీ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఎన్టీఆర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్ర మంలో నాయకులు ఉప సర్పంచు షమినాబీ, భాస్కర్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, జీకె.సుధాకర్, కెవి.మధు, శేకరప్ప, నాగరాజు, అన్వర్ బాషా, బజారు, అల్లబాబు, కాకి దేవేంద్ర, ఆకుల మహేష్, నాగమ ల్లేష్, బత్తుల రమణ పాల్గొన్నారు.



నంద్యాల చెక్‌పోస్టు సర్కిల్లో టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న గౌరు చరిత



గూడూరులో కేక్ కట్ చేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి



ఓర్వకల్లులో టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న గోవిందరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ నాగరాజు



అమడగుంట్లలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

జూనోటిక్ వ్యాధులపై వైద్య విజ్ఞాన సదస్సు



సదస్సులో పాల్గొన్న మైక్రోబయాలజీ వైద్యులు

కర్నూలు హాస్పిటల్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఓల్డ్ సీఎల్‌జీలో శనివారం జూనోటిక్ వ్యాధులపై వైస్ ప్రిన్సిపాల్ మైక్రోబయాలజి హెచ్‌వోడీ డా.ఏ.రేణుకాదేవి ఆధ్వ ర్యంలో వైద్యవిజ్ఞాన సదస్సు జరిగింది. ప్రజలు, పర్యావరణ మధ్య సంబంధం గురించి డాక్టర్ రేణుకాదేవి వివరించారు. జూనోటిక్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వ్యాధులు ఎలా సంక్రమిస్తాయో వివరించారు. మైక్రోబయాలజీ వైద్యులు విజయలక్ష్మి, కుసుమ, అరుణ, హరిత, నాగజ్యోతి, చక్రపాణి పాల్గొన్నారు.

ఈద్గాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

కర్నూలు న్యూసిటీ, మార్చి 29(ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగను పురస్కరించుకుని నగరంలోని ఈద్గాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కార్పొరేటర్లు ఎస్‌టీ.షేక్ అహ్మద్, అర్షియా పర్వీన్, షాషావలి, యూనుస్ బాషా డిమాండ్ చేశారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హ యాంలో గత సంవత్సరం కేవలం పండుగల కోసం రూ.2.15 కోట్లు కేటా యించగా అందులో రూ.1.16 కోట్లు ఖర్చు చేశారన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం వచ్చాక కేవలం రూ.2 కోట్లు కేటాయించగా ఇప్పటి వరకు ఈద్గాలలో వసతులు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారన్నారు. దీనిపై ఇప్పటికే కమిషనర్‌కు వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

కర్నూలు క్రైం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పోలీసు అధికారులు తెలిపారు. కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సంబంధిత సీఐలు, ఎస్‌ఐలు ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు.

ఓర్వకల్లు: రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కర్నూలు గ్రామీణ సీఐ చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ఎస్‌ఐ సునీల్‌కుమార్ అధ్యక్షతన విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఏఎస్‌ఐ పాండురంగస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, టోల్‌ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

2న జిల్లా స్థాయి చెస్ టోర్నమెంటు

కర్నూలు స్పోర్ట్స్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-17, ఓపెన్ టూ ఆల్ విభాగాల్లో ఏప్రిల్ 2న చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రెసిడెంటు వినుకొండ రాబర్ట్, జనరల్ సెక్రటరీ బి.జాషువా డేనియేలు శనివారం తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు కర్నూలు జిల్లా కోర్టు ఎదురుగా యునైటెడ్ క్లబ్‌లో ఏప్రిల్ 2వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. 1 నుంచి 10 స్థానాల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు ప్రవేశ రుసుం రూ.200 చెల్లించాలన్నారు. వివరాల కోసం 9676095979, 9963397 593లను సంప్రదించాలని సూచించారు.

5న రగ్బీ సీనియర్ జట్ల ఎంపిక

కర్నూలు స్పోర్ట్స్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): స్థానిక బి.క్యాంపు క్రీడా మైదానంలో ఏప్రిల్ 5న ఉమ్మడి జిల్లా స్థాయి రగ్బీ సీనియర్ పురుషుల, మహిళల జట్లకు క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షుడు గుడిపల్లి సురేందర్ శనివారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఏప్రిల్ 14, 15 తేదీల్లో అనంతపురం డీటీసీ పోలీస్ మైదానంలో జరగనున్న రాష్ట్రస్థాయి రగ్బీ అంతర్‌జిల్లాల చాం పియన్‌షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో పాల్గొన్నవారు 17 సంవత్సరాలపైబడిన పురుషులు, మహిళా క్రీడాకారులు నేరుగా 5వ తేదీ ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే ఎంపికలో పాల్గొన వచ్చన్నారు.

ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు: కమిషనర్

కర్నూలు న్యూసిటీ, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఉగాది, రంజాన్ పండు గలను పురస్కరించుకుని నగర ప్రజలకు కమిషనర్ ఎస్. రవీంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. కొత్తదనాన్ని, పునరు త్తేజాన్ని తనతో తీసుకొచ్చే ఉగాది కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందన్నారు. ముస్లింలంతా ఈద్ ఉల్ ఫితర్ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

సోదరభావంతో పండుగలను జరుపుకోవాలి: సీఐ

సి.బెళగల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సోదర భావంతో పండుగలను జరుపుకోవాలని కోడుమూరు సీఐ తబ్రేజ్ అన్నారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ఉగాది, రంజాన్ పండుగలను కలిసి మెలిసి జరుపుకోవాలన్నారు.

నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు

సి.బెళగల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ విత్తన దుకాణాల యజమానులను హెచ్చరించారు. శనివా రం విత్తన దుకాణాలను ఆయన తనిఖీ చేశారు.

26 మందిపై బైండోవర్

కర్నూలు అర్బన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): కల్లూరు మండల కొల్లంపల్లి తండాలో 26 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ చంద్ర హాస్ తెలిపారు. ఎక్సైజ్ ఎస్‌ఐ దుర్గా నవీన్ బాబు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

కోడుమూరు రూరల్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలను నడపొద్దని ఎస్‌ఐ శ్రీనివాసులు అన్నారు. శనివారం కర్నూలు రహదారిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని గుర్తించి కేసు నమోదు చేశారు.

ఈకేవైసీ గడువు పెంపు

మద్దికెర, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెల్ల రేషన్‌కార్డుదారులకు ఈకేవైసీ చేయించుకోవడానికి ఏప్రిల్ 30వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పెంచినట్లు తహసీల్దార్ హుశేన్‌సాహెబ్ తెలిపారు. శనివారం మాట్లాడుతూ మండలంలో కారుదారులు 5వేల మంది ఉండగా, ఇప్పటి వరకు 2వేల మంది మాత్రమే చేయించుకున్నారని తెలిపారు. డీటీ శ్రీదేవి, ఆర్ఐ రాందాస్, వీఆర్వోలు ఉన్నారు.

'సర్టిఫికెట్ జారీకి ఇంటిపన్ను చెల్లించాలనడం అన్యాయం'

ఆదోని అగ్రికల్చర్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఇంటి పన్నులు చెల్లిస్తే జారీ చేస్తానని మున్సిపల్ కమిషనర్ అనడం అన్యాయమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. శనివారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఇంటి, నీటి పన్ను చెల్లిస్తేనే సంతకం చేస్తాతని కమిషనర్ కృష్ణ షరతు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. శశిధర్, సంజయ్, భరత్ కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు



ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్న అధికారులు

మద్దికెర, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీలకు మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు ఏపీవో నర్సిరెడ్డి తెలిపారు. ఈ నెల 27న ఆంధ్రజ్యోతిలో 'కనీస సౌకర్యాలు కరువు' శీర్షికన ప్రచురితమైన కథానికి ఉపాధి అధికారులు స్పందించారు. శనివారం ఉపాధి మేటీలకు మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. కూలీలు ఉదయం 10 గంటల్లోపు పనులు ముగించాలని కోరారు. సీసీ రాఘవేంద్ర ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఆదోని అగ్రికల్చర్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని ఆదోని జిల్లా కోర్టు న్యాయాధికారి ఈజే సుధ పేర్కొన్నారు. శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. అమ్మాయిలు స్వీయ రక్షణ కలిగి ఉండాలని సూచించారు. ప్రేమ ముసుగులో జరుగుతున్న నేరాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మొబైల్ ఫోన్లకు, చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని, ఉన్నతంగా చదివి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ప్రిన్సిపాల్ మురళీమోహన్, న్యాయవాదులు శివకుమార్, లోకేష్ కుమార్, బాలు, నాగరాజు, ఆధ్యాపకులు విశ్వనాథ్, ఇందిరా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న న్యాయాధికారి

మూడు రోజులకోసారి తాగునీరు

- తుగ్గలి మండలంలో ప్రజల అవస్థలు
- నీరు కావాలంటే పొలం పనులు మానుకోవాల్సిందేనని ఆవేదన


పగిడిరాయి కొత్తూరులో కొళాయి వద్ద తాగునీటి కోసం ఉంచిన బిందెలు

తుగ్గలి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలో గ్రామాల్లో మూడు రోజుకోసారి తాగునీరు వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగిడిరాయి కొత్తూరులో దాదాపు 2,500 మంది ఉంటున్నారు. పగిడిరాయి కొత్తూరు గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి గ్రామంలో బోర్లు వేసినా సక్రమంగా నీరు అందడం లేదు. దీంతో సమీపంలోని బొండ్లవానిపల్లె గ్రామం వద్ద బోరు వేసి దాదాపు 3 కిలోమీటర్ల దూరంలో పైపులైన్లు వేశారు. కాగా ఇక్కడ కూడా భూగర్భజలాలు ఇంకిపోవడంతో మూడు రోజులకోసారి నీరు సరఫరా చేస్తున్నారు. రేయింబవళ్లు బిందెలతో పడిగాపులు కాయాల్సి వస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. గత్యంతరం లేక వ్యవసాయ బోర్లకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు.

పడిగాపులు కాయాల్సిందే



తాగునీటి కోసం కొళాయిలవద్ద రేయింబవళ్లు పడిగాపులు కాయాల్సి వస్తోంది. పనులకు వెళ్లడానికి వీలు కావడం లేదు. ఇక్కడ నీరు రాకపోతే ట్యాంకర్లతో తెచ్చుకుంటున్నాం. - ఆనంద్, పగిడిరాయి కొత్తూరు గ్రామం

కస్తూర్బాలో ప్రవేశాలకు దరఖాస్తులు

వెల్దుర్తి టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో 6, 11 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని సమగ్ర శిక్ష ఎస్‌పీడీ బి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. 7, 8, 9, 10, 12 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీ చేస్తామని, ఏప్రిల్ 11 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనాథలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్, బడి మానేసిన వారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బీపీఎల్ బాలికలకు మాత్రమే అవకాశం ఉందన్నారు. వివరాలకు 7075159996, 7075039990 సంప్రదించాలని కోరారు.

ముగిసిన వేలం

దేవనకొండ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ వేలం పాటలు శనివారం ముగిశాయి. బండిమెట్ట రూ.2.20 లక్షలు, సంత రూ.1.30 లక్షలు, కమేలా రూ.15 వేలకు పాట దారులు దక్కించుకున్నట్లు కార్యదర్శి రఫి తెలిపారు. సర్పంచ్ భర్త మాల బండ్లయ్య, తదితరులు ఉన్నారు.

పండుగలను ప్రశాంతంగా చేసుకోవాలి

తుగ్గలి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఉగాది, రంజాన్ పండుగలను ప్రజలందరూ ప్రశాంతంగా చేసుకోవాలని పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ తెలిపారు. శనివారం తుగ్గలి, జొన్నగిరి గ్రామాల్లో ప్రజలతో మాట్లాడుతూ అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పేదల కోసం ఆవిర్భవించిన టీడీపీ


పత్తికొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్యాంబాబు


ఆదోనిలో పార్టీ జెండాను ఎగురవేసిన ఉమాపతి నాయుడు


ఆలూరులో టీడీపీ జెండాను ఆవిష్కరించిన ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్

- నియోజకవర్గాల్లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

పత్తికొండ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెలుగు దేశం పేదల కోసం ఆవిర్భవించిందని ఎమ్మెల్యే శ్యాం బాబు అన్నారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం సుంకంగేట్, తేరుబజార్ ప్రాంతాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్థాపించిన ఏడాదిలోపే ఎన్టీఆర్ పార్టీని అధికారంలోకి తెచ్చారని గుర్తుచేశారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు రూ.2కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టారన్నారు. తుగ్గలి నాగేంద్ర, సురేష్ కుమార్, ప్రమోద్‌కుమార్ రెడ్డి, రామానాయుడు, బత్తిని వెంకట్రాముడు, తిమ్మయ్య చౌదరి, కడవ లసుధాకర్, సింగం శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆదోని: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పార్టీ నాయకుడు ఉమాపతి నాయుడు, రామస్వామి పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. రంగస్వామి నాయుడు, మల్లికార్జున రెడ్డి, రామన్న గౌడ్, మహదేవప్ప, రాము, గూలెప్ప కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న వైకుంఠం శివప్రసాద్, జ్యోతి


చిప్పగిరిలో మాజీ జడ్పీటీసీ మీనాక్షి నాయుడు, రజని


దేవనకొండలో నివాళి అర్పిస్తున్న పార్టీ నాయకులు

- పెద్ద హరివాణంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పార్టీ జెండాను ఆవిష్కరిం చి. ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. బసవ రాజు, నాగరాజు పాల్గొన్నారు.

బడుగుల పార్టీ టీడీపీ

ఆలూరు: బడుగు, బలహీన వర్గాల పార్టీ టీడీపీ అని, అందుకే ఎన్టీఆర్ తెలుగు దేశంను స్థాపించారని ఆ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి అన్నారు. శనివారం ఆలూరులో దినోత్సవం వేడుకలను నిర్వహించారు. జీవన్ కుమార్, సీనప్ప, కృష్ణ యాదవ్, విశ్వ పాల్గొన్నారు.

- ప్రజలకు మేలు చేసేది టీడీపీ అని ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. కార్యాలయం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మెయిన్ బజార్‌లో వేడుకలను నిర్వహించారు. కన్వీనర్ అశోక్, సాలి సాహెబ్, నరసప్ప, కొమ్ము రామాం జినేయులు, సోమశేఖర్, గూళ్యం రామాంజినేయులు, మసాలా జగన్, రాము యాదవ్, అంజి, బొగ్గుల ఈరన్న, వన్నూర్ వల్లి, అంజి రెడ్డి, వెంకటేష్, గుండయ్య పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి ఎన్టీఆర్

చిప్పగిరి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగ ఎన్టీఆర్ అని జడ్పీటీసీ సంఘం మాజీ అధ్యక్షుడు మీనాక్షి నాయుడు, ఎంపీటీసీ రజిని, బిల్డేన వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం చిప్పగిరిలో ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. బంటనాహాల్ సర్పంచ్ సురేష్, కుందన గుర్తి సర్పంచ్ పురుషోత్తం, నీటి సంఘం అధ్యక్షుడు ధనప్ప, ఏరూరు చంద్ర, కన్వీనర్ షేక్షావలి పాల్గొన్నారు.

తుగ్గలి: టీడీపీ పేదల కోసం పుట్టిన పార్టీ అని తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి, మిద్దె వెంకటేశ్ యాదవ్, తిరుపాల్‌నాయుడు, సర్పంచ్ ఓబులేసు తెలిపారు. శనివారం మండలంలోని రాంపురం, జొన్నగిరి, పగిడిరాయి, ఎర్రగుడి గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. మిద్దె రవికుమార్, లక్ష్మణ స్వామి యాదవ్, మాజీ సర్పంచ్ చంద్రన్న, వెంకటస్వామి, చంద్రశేఖర్ యాదవ్, నక్కల రమేష్, నారాయణ గౌడు, క్రిష్ణమూర్తి చౌదరి, వార్డు మెంబర్ ఫక్కీరప్ప, తలారీ నాయుడు, రాముడు పాల్గొన్నారు.

మద్దికెర: మండలంలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం తదితర గ్రామాల్లో టీడీపీ వేడుకలు నిర్వహించారు. టీడీపీ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు, మాజీ జడ్పీటీసీలు పురుషోత్తం చౌదరి, జమేదార్ రాజన్నయాదవ్, టీడీపీ నాయకులు చంద్రశేఖర్‌గౌడు, లక్ష్మినారాయణ, గడ్డం రామాంజులు, మండల టీడీపీ అధ్యక్షులు శివప్రసాద్ యాదవ్, రంగయ్య, పారా రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

హాలహర్వి: టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ సర్పంచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కన్వీనర్ సుధాకర్, రాష్ట్ర కృష్ణమ నాయుడు, నరసప్ప, పాల్గొన్నారు.

దేవనకొండ: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భావించిన పార్టీ టీడీపీ అని వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కప్పట్రాళ్ల బొజమ్మ అన్నారు. కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, బడిగింజల రంగన్న, సుభాన్, వెంకటస్వామి గౌడ్, ఉచ్చీరప్ప పాల్గొన్నారు.


వెల్దుర్తిలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆస్పరి: అట్టేకలు, యాటకల్లు, తంగరడోన, ములుగుందం గ్రామాల్లో నిర్వహించారు. మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ రామలింగప్ప ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. చిన్న సంజన, సుదర్శన్, సతీష్ కుమార్, రాజశేఖర్, రాఘవేంద్ర, యాగంటి కృష్ణ పాల్గొన్నారు.

పత్తికొండ టౌన్: పెద్దహుల్తిలో మాణిక్య రెడ్డి, పరిపూర్ణగౌడ్, రంగన్న, తిప్పన్న, రంగస్వామి, అశోక్, హరి పాల్గొన్నారు.

ఆదోని రూరల్: మండలంలోని చాగి గ్రామంలో మల్లికార్జున, రాము, నెట్టేకల్లు గ్రామంలో నాగరాజు, రవీంద్ర సింగ్, గణేకల్లు గ్రామంలో విరుపాక్షి, పాండవగల్లు గ్రామంలో బసన్న, దిబ్బనకల్లులో లక్ష్మన్న, అలసంద గుత్తిలో వెంకటేశులు పాల్గొన్నారు.

వెల్దుర్తి: పార్టీ కార్యాలయంలో సుబ్బరాయుడు, కన్వీనర్ బలరాంగౌడ్, తెలుగు యువత అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్ నివాళి అర్పించారు. రత్నపల్లిలో మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడ్, మాజీ ఎంపీపీ జయరాముడు, ఆనంద్ యాదవ్ బస్టాండ్ కూడలిలో పార్టీ జెండా ఆవిష్కరించారు. గుంటుపల్లె ఈదుల వెంకటరాముడు, చెర్లకొత్తూరు పుల్లయ్య పాల్గొన్నారు.

చర్చ లేకుండానే ముగిసిన మున్సిపల్ సమావేశం

ఆదోని టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అజెండాను చర్చించకుండానే అరగంటలోపే ముగిసింది. శనివారం చైర్‌పర్సన్ వాల్మీకి శాంత అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. టీడీపీ కౌన్సిలర్ పార్వతి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే, ఇప్పటి టీడీపీ ప్రభుత్వంలోనూ తన వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదని అధికారులను నిలదీశారు. కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు రెండు సారులు నోటీసులు ఇచ్చినా, పనులు చేయడంలేదని, తిరగి టెండర్లు పిలుస్తామని కమిషనర్ కృష్ణ తెలిపారు. అజెండాలోని 5 అంశాలు మినహా మిగతావి వాయిదా వేయాలనియి వైసీపీ కౌన్సిలర్లు సమావేశం నుంచి వెళ్లిపోయారు. 35వ వార్డు బీజేపీ మద్దతుదారుగా ఉన్న వైసీపీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.

- కాగా సమావేశం ముగిసిన అనంతరం చైర్‌పర్సన్ వాల్మీకి శాంత చాంబర్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తాను దీక్షను కొనసాగిస్తానని తెలిపారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వీరభద్రగౌడ్

హాలహర్వి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బిలేహాల్ సర్పంచ్, వైసీపీ నాయకులు మంజమ్మ, భర్త ఉల్లిగప్ప ఆధ్వర్యంలో 20 మంది శనివారం టీడీపీలో చేరారు. ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఈకేవైసీ తప్పనిసరి: ఆర్డీవో

తుగ్గలి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెల్ల రేషన్‌కార్డుదారులకు ఈకేవైసీ తప్పనిసరని ఆర్డీవో భరత్ నాయక్ సూచించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ డీలర్ వద్దకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు పడుతారన్నారు. తహసీల్దార్ రమాదేవి, డిటి నాగరాజు ఉన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి సమస్యలు

ఆలూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ సమస్యలను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లినట్లు పార్టీ నాయకులు కొమ్ము రాజు, ఐటీడీపీ ఆలూరు మండల అధ్యక్షుటు బీటీ రాజు తెలిపారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో శ్రీనివాసులను కలిశామని, వీరభద్ర గౌడ్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపామన్నారు.


సెల్‌లో సమస్యలు చూపుతున్న బీటీ రాజు


బోరును ప్రారంభిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం

పత్తికొండ టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి సమస్య తలెత్తితే పరిష్కరిస్తామని ఎంపీడీవో సువర్ణలత, ఎంపీపీ నారాయణదాసు అన్నారు. శనివారం పెండ్లిమాన్ తండాలో నూతన బోరును ప్రారంభించారు. చెడిపోయిందని ఫిర్యాదు చేయగానే బాగు చేయించారని ఎంపీడీవో, ఎంపీపీలను గ్రామస్థులు సత్కరించారు. సర్పంచ్ లక్ష్మి నాయక్, కార్యదర్శి బాషా పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

హాలహర్వి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని నాయకులు మని, వన్నూర, గని, దివాకర్‌లు డిమాండ్ చేశారు. శనివారం ట్రాన్స్ కో ఏఈ జంబన్నకు వినతి పత్రం అందించారు.

1 నుంచి సమ్మె

ఆలూరు రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మీటర్ రీడర్స్ ఏప్రిల్ 1 నుంచి సమ్మె చేస్తున్నట్లు సీపీఐ నాయకుడు భూపేశ్, యూనియన్ నాయకులు అబ్దుల్ గని, మల్లికార్జున స్వామి, దివాకర్ తెలిపారు. శనివారం కార్యాలయంలో డీఈఈ సంతోష్‌కు సమ్మె నోటీసు అందజేశారు. స్మార్ట్ మీటర్ విధానంతో రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు.

అమావాస్య పూజలు

హొళగుంద, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : అమావాస్య సందర్భంగా దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి ఆలయం, ఎల్లార్తి దర్గాలలో శనివారం ప్రత్యేక పూజలు, దర్గాలో ప్రార్థనలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆదోని అగ్రికల్చర్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని యూనియన్ అధ్యక్షుడు ఎం.కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మార్కెట్ యార్డ్‌లోని సివిల్ సప్లై గోడౌన్ వద్ద సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు తిప్పన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సంక్షేమ పథకాలను అందించాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాల న్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి రావాల్సిన అరియర్ చెల్లించాలన్నారు. ఈరన్న, రాజశేఖర్, నారాయణ, మల్లికార్జున, రామాంజి, వీరాంజి, బాబన్న, వీరేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

మంత్రాలయంలో భక్తుల సందడి


శ్రీమఠం ప్రాంగణంలో రద్దీగా ఉన్న భక్తులు

మంత్రాలయం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ప్రముఖపుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో సందడిగా మారింది. శనివారం అమావాస్య ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ పండుగల సెలవులు రావడంతో దక్షణాది రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో మఠం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలను చెక్క రథంపై శనివారం భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం స్వామి వారికి ఊంజల సేవ నిర్వహించారు. రాఘవేంద్రస్వామి మఠంలో అమావాస్యను పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు మూల బృందావనానికి పూజలు నిర్వహించారు. రాఘవేంద్రస్వామి బృందావన ప్రతిమను స్వర్ణపల్లకిలో అధిష్ఠించి ఊరేగించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు: ఎస్ఐ

మంత్రాలయం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శివాంజల్ హెచ్చరించారు. శనివారం మహాముఖద్వారం వద్ద ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు నిబంధనలుపై కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎస్ఐ మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే ఆటో డ్రైవర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోక్సో చట్టంపై అవగాహన

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన ఉండాలని ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జి హేమ తెలిపారు. శనివారం మండల పరిధిలోని బనవాసి గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రెసిడెంట్ రజీద్, న్యాయవాదులు మురళీకృష్ణ, యంకన్న, శ్రీనివాసులు, తిమప్ప, హెచ్‌ఎం సామ్రాజ్యం పాల్గొన్నారు.

రైతు సదస్సును జయప్రదం చేయండి

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): కర్నూలులో 4న జరిగే జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడు, జిల్లా కోశాధికారి జబ్బార్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మాలిక్, శాంతప్ప, మల్లికార్జునగౌడు, గిడ్డయ్య, దాదావలి, నరసింహులు, వీరేష్, యల్లప్పలు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయం దగ్గర పార్టీ జెండాను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరెడ్డి ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల కోసమే తెలుగుదేశం పార్టీని నందమూరి తారకరామారావు స్థాపించారని అన్నారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కొండయ్య చౌదరి, మిఠాయి నరసింహులు, కౌన్సిలర్ వీజీఏ దయాసాగర్, రాజు, మహేష్,షాబీర్,తురేగల్ నజీర్, ఫారుక్, ముల్లా కలీముల్లా, రంగస్వామి గౌడ్, రామకృష్ణ నాయుడు, కాశీం వలి, నజీర్,దేశాయ్ గురురాజు, నజీర్, ఎస్వీరామాంజనేయులు, గాజుల సుధాకర్, దేవమ్మలు పాల్గొన్నారు.

నందవరం: మండలంలో టీడీపీ అవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. నందవరంలో దేశాయి గురురాజారావు, మండల పార్టీ కన్వీనర్ డివి రాముడు, నాగరాజుగౌడు, పెద్దరాముడు, మస్తాన్, తిమ్మరాజు, గోపాల్, మల్లి, పూలచింతలో బండేగురుస్వామి, మాచాపురంలో కాశీంవలి, వలి, ధర్మపురంలో గోపాల్, ముగతిలో మాజీ జెడ్పీటీసీ ఈరన్నగౌడు, భార్గవ్‌యాదవ్, తులసీయాదవ్, నదికైరవాడిలో వీరేష్, బజారి, చిన్నకొత్తిలిలో సత్యారెడ్డి, మిట్టాసోమాపురం వీరేష్, నాగలదిన్నె జబ్బార్, ఈరన్న, వహబ్, సోమలగూడురు వెంకట్రామిరెడ్డి, చంద్ర, గోపాల్‌రెడ్డి పాల్గొని వేడుకలు జరుపుకున్నారు.

కౌతాళం: రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మాజీచైర్మన్ బాపురం శివ మోహన్ రెడ్డిలు అన్నారు. కౌతాళంలో శనివారం టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్‌ను కట్ చేశారు. అలాగే మరోచోట పార్టీ మండల అధ్యక్షుడు ఉలిగయ్య ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోట్రేష్‌గౌడ్, రమేష్ గౌడ్, కురుగోడు, దొడ్డనగౌడ్, టౌన్ అధ్యక్షుడు కాశీవిశ్వనాథ్, కుంబళనూరు సర్పంచ్ వీరేష్, రాజబాబు, సిద్దు, మైనార్టీ నాయకుడు రహిమాన్, శివప్పగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రాలయం: ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానాయకుడు ఎన్టీఆర్ అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి, మంత్రాలయం మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్ స్వామి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రాలయం రాఘవేంద్రసర్కిల్‌లో రాఘవేంద్రరెడ్డి వర్గం, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి వర్గం వేర్వేరుగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించి టీడీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, ఎస్‌ఎం గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, వరద రాజులు, ఎస్‌పీ భాస్కర్ రెడ్డి, కంసాలి నరసింహులు, డీసీ తిమ్మప్ప, శ్రీనివాసులు, హుశేనీ, చిదానంద, నవకోటి నారాయణ, గువ్వల భీమన్న, విజయరామిరెడ్డి, అబ్దుల్లా, ఎల్లారెడ్డి, అండే హనుమంతు పాల్గొన్నారు.

కోసిగి: కోసిగితో పాటు అన్ని గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కోసిగిలో రెండు వేర్వేరు చోట్ల టీడీపీ నాయకులు పార్టీ జెండాను ఎగురవేసి ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, టీడీపీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, పాలకుర్తి సతయనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రెండు వేర్వేరు చోట్ల పార్టీ జెండాను ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ జ్ఞానేష్, తోవి రామకృష్ణ, నాడిగేని అయ్యన్న, వక్రాణి వెంకటేశ్, నాడిగేని చిన్నతాయన్న, పెండ్యాల భరద్వాజశెట్టి, రవితేజశెట్టి, మహాదేవ, మంజునాథ్, ఉలిగయ్య, మధు, వీరారెడ్డి, గౌస్, అర్జున్, ఖలందర్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ 43వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 8గంటలకే ఆయా గ్రామాల్లో టీడీపీ జెండాలను ఎగురవేసి మిఠాయిలు పంచుకున్నారు. అయితే కడిమెట్లతో పాటు ఎర్రకోట, రాళ్లదొడ్డి, సిరాలదొడ్డి గ్రామాల్లో గత 60ఏళ్లుగా టీడీపీ జెండా ఎగరలేదు. శనివారం టీడీపీ 43వ జయంతి ఉత్సవాలను నాలుగు గ్రామాల్లో పోటాపోటీగా టీడీపీ జెండాలు ఎగరడం అందరిని ఆలోచింపజేసింది.

గోనెగండ్ల: అణగారిన పేదల కోసం టీడీపీ పార్టీని దివగంతనేత మాజీ సీఎం ఎన్టీ రామరావు స్థాపించారని మండల టీడీపీ నాయకులు నజీర్‌సాహెబ్, గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, సీనియర్‌నాయకులు బేతాళబడేసా, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు అన్నారు. శనివారం మండల టీడీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మాజీ సీఎం ఎన్టీఆర్, మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు రమేష్‌నాయుడు, రంగస్వామినాయుడు, నూరహ్మద్, రామాంజినేయలు, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, బారతం రహంతుల్లా, ఫకృద్దీన్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దకడుబూరు: పెద్దకడబూరులో శనివారం 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం టీడీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంతరెడ్డి, టీడీపీ యువనాయకులు రాకేష్‌రెడ్డి, నాయకులు బసలదొడ్డి ఈరన్న, మల్లికార్జున, యేసేబు, మీసేవా ఆంజనేయులు, సత్యన్నగౌడు, వీరేష్‌గౌడు, శివ, నరసన్నలు పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో టీడీపీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి


మంత్రాలయంలో..


నందవరంలో..


కోసిగిలో..


కౌతాళంలో జెండాను ఎగురవేస్తున్న టీడీపీ నాయకులు


గోనెగండ్లలో..


సిరాలదొడ్డిలో..

చలువ పందిళ్ల ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పట్టణంలో సోమప్ప సర్కిల్, కూరగాయల మార్కెట్, సోమప్ప సర్కిల్, శివసర్కిల్ వంటి ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్లను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఎండ వేడిమి నుంచిఉపశమనం పోందడానికి చలువ పందిళ్లను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పట్టణ టీడీపీ నాయకులు మిఠాయి నరసింహులు,దయాసాగర్,యు కె వీరెంద్ర,రామకృష్ణ,జయన్న,ఇషాక్,రంగస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లోని చలివేంద్రాన్ని ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి,పట్టణ టీడీపి నాయకులు యుకె వీరెంద్ర, రామకృష్ణ, జయన్న, ఇషాక్, రంగస్వామిగౌడ్, కలిముల్లా పాల్గొన్నారు.
- ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీద్ చలివేంద్రాన్ని శనివారం ప్రారభించారు. కార్యక్రమంలో గురురాజు,లింగమూర్తి,శ్రీను,తీమప్ప పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీవీకి సన్మానం

ఎమ్మిగనూరు: ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డిని శనివారం ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులు ఘనంగా సన్మానించారు. ప్రధానంగా ఎమ్మిగనూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన కురువ మలయ్య, కురువ సంఘం నాయకులు మద్దిలేటి, నరసింహులు, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం మైనార్టీ నాయకులు సాబీర్, హుసేన్ పీరా, నవాజ్, తురేగల్ నజీర్, గట్టు రఫీక్‌లతో పాటు పలువురు ఘనంగా సన్మానించారు. అలాగే బుడగజంగాల నాయకులు పెద్దయ్య, రంగన్న ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

మఠానికి 600 అడుగుల కార్పెట్ విరాళం

మంత్రాలయం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి అమెరికాకు చెందిన ఓ అజ్ఞాత భక్తుడు విలువైన జ్యూట్‌తో తయారు చేయించిన కార్పెట్‌ను విరాళంగా ఇచ్చారని మఠం ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్లు వెంకటేశ్ జోషీ, సురేష్ కోనాపూర్‌లు తెలిపారు. శనివారం 600 అడుగుల పొడవు, 5.4 అడుగుల వెడల్పుతో విలువైన జనపనారతో నడుచుకుంటూ వెళ్లే భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వీటిని ఎంటీఆర్ ముఖద్వారం నుంచి మహాముఖద్వారం వరకు మధ్వమార్గ్ కారిడార్‌లో కార్పెట్‌ను పరిచారు. దీనిపై భక్తులు చెప్పులు లేకుండా కాళ్లు కాలకుండా రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు శ్రీమఠం అధికారులు ఏర్పాటు చేశారు. అదే విధంగా మధ్వమార్గ్ కారిడార్, తుంగభద్ర కారిడార్, మ్యూజియం, పూర్వపు పీఠాధిపతుల బృందావనాలు, యోగీంద్ర కళా మండపం తదితర ప్రాంతాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తాత్కాలిక తడికలతో చలువ పందిళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. దాతకు పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు శేషవస్త్రం, ఫలపుష్ప మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు.

మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

గోనెగండ్ల, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మిర్చి పంటను పంటకు ప్రభుత్వం గిట్టు బాటు ధర కల్పించాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి పంపన్నగౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం గోనెగండ్లలో రైతు సంఘం నాయకుల పర్యటించారు. వారు గోనెగండ్ల బస్టాండ్ ప్రాంగణం వద్ద మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, రైతులు పండించి పంటకు గిట్టు బాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. 4న కర్నూలులో జాతీయ రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలిక్, శాంతప్ప, నాగప్ప, గిడ్డయ్య, వీరేష్, రాము, హనుమంతు, తమన్నా, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం: డీటీఎఫ్


సమావేశంలో పాల్గొన్న డీటీఎఫ్ నాయకులు

మంత్రాలయం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం డీటీఎఫ్ పోరాటం చేస్తుందని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వీజీ వెంకట్రాముడు, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామన్న అన్నారు. శనివారం మంత్రాలయంలో డీటీఎఫ్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పే రివిజన్ కమిషన్ పూర్తయి రెండేళ్లయినప్పటికీ ఇంత వరకు కమిషన్ చైర్మన్ నియమించలేదని ఆరోపించారు. ఉపాధ్యాయులకు సంబంధిత సెలవులు, నగదును మంజూరు చేయాలని కోరారు.

- **నూతన కమిటీ ఎన్నిక:** డీటీఎఫ్ మండల అధ్యక్షుడుగా ఈశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శివశంకర్, గౌరవాధ్యక్షులుగా బీ.రామన్న, ఉపాధ్యక్షులుగా రుక్మిణి, కుముద్వతి, వెంకటేశులు, కార్యదర్శులుగా గోట్ల చంద్రశేఖర్, నాగలక్ష్మి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా గుమ్మ శ్రీనివాసులు, జిల్లా కౌన్సిల్ మెంబర్లుగా రామన్న, వెంకటేశులు, కేసీ జగదీష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాముడు ప్రకటించారు.

ఎల్లెల్సీకి నీరు విడుదల చేయాలి

కౌతాళం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర డ్యాం నుంచి ఎల్ఎల్‌సీ కాలువకు ఏప్రిల్ చివరి వరకు సాగునీరు విడుదల చేయాలని మండల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ ఎల్‌ఎల్‌సీ కాలువ కింద సాగు చేసిన పంటలు వరి, మొక్కజొన్న పంటలు ప్రస్తుతం కాపు దశలో ఉన్నాయని, ప్రభుత్వం మార్చి చివరి వరకు నీరు అందిస్తే పంటలు ఎండిపోతాయన్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని తుంగభద్ర డ్యాం నుంచి ఏప్రిల్ చివరి వరకు ఎల్ఎల్‌సీ కాలువకు నీటిని విడుదలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు బాషా, రహిమాన్, ఈరన్న, సత్యన్న ఉన్నారు.

రంజాన్ మాసం పవిత్రమైనది

మంత్రాలయం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ముస్లింలు రంజాన్ మాసంలో ఎంతో నిష్టతో చేస్తున్న ఉపవాస దీక్షలు చేయడం ఎంతో పవిత్రమైందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. శనివారం మంత్రాలయం మండలంలోని తన సొంత గ్రామమైన మాధవరంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లింలతో కలిసి నమాజులో పాల్గొని ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు రాకేష్ రెడ్డి, ఆలాం బాషా, ఖాజాహుశేన్, షేక్షావలి, రజాక్, రజాఫ్, హైమత్ ముస్లింలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

గోనెగండ్ల, మార్చి 29(ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత నియమాలపై అవగాహన ఎంతో అవసరమని గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ అన్నారు. శనివారం నో ఆక్సిడెంట్ డే సందర్భంగా గోనెగండ్ల గ్రామ ప్రజలకు పోలీస్‌స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం తాగు వాహనాలు నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే జైలుకే

కోసిగి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులైజేషన్ నిబంధనలో భాగంగా డ్రంకెన్ డ్రైవ్, ఓవర్‌స్పీడ్, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడపడం, మైనర్లకు వాహనం ఇస్తే జైలు శిక్ష తప్పదని కోసిగి సీఐ మంజునాథ్, ఎస్ఐ హనుమంత రెడ్డి తెలిపారు. శనివారం కోసిగిలోని ఉరుకుంద ఆర్బీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థులకు, ప్రజలకు నో యాక్సిడెంట్ డే సందర్భంగా ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కోటేశ్వరయ్య, పోలీసు సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

ఉరుకుందలో అమావాస్య పూజలు

కౌతాళం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఉరుకుందకు శనివారం అమావాస్య కావడంతో తెలంగాణ, ఏపీ, కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజామున నుంచే క్యూలైన్లు కిటకిటలాడాయి. ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈవో విజయరాజు లక్ష పుష్పార్చన సేవలు కొనసాగించారు. దేవాలయంలో నిర్మించిన రాజగోపురాల నిర్మాణాలు పూర్తి అవడంతో తూర్పు రాజగోపురం నుంచి ఆలయ అధికారులు భక్తులకు స్వామి దర్శనం కల్పించారు. భక్తులకు ఆలయంలోని అన్నదాన సత్రంలో ఉచితంగా అన్నదానం చేశారు.

స్మార్ట్ మీటర్లు మాకొద్దు: సీపీఎం



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్లు మాకొద్దు రాష్ట్రంలో ప్రజలపై భారం మోపిన ట్రూ అప్ విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని సీపీఎం డిమాండ్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విద్యుత్ కార్యాలయం ముందు సీపీఎం పట్టణ కార్యదర్శి గోవిందు, నాయకులు రాముడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే విద్యుత్ చార్జీలు పెంచడం దారుణమన్నారు. నరసయ్య, కృష్ణ, తిమ్మయ్య పాల్గొన్నారు.

టీడీపీ కోసం కష్టపడతా

కోసిగి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): తన ఊపిరి ఉన్నంత వరకు టీడీపీ పార్టీ కోసం కష్టపడతామని, పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు టీడీపీలోనే కొనసాగుతూ పార్టీకి వెనుదన్నులా నిలబడ్డానని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తురెడ్డి అన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం కర్నూలు జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పి.తిక్కారెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పూలమాలలు, శాలువలతో ముత్తురెడ్డిని ఘనంగా సన్మానించారు. టీడీపీ ఆవిర్భావ వేడుకల్లో ముత్తురెడ్డిని సన్మానించడం సంతోషించదగ్గ విషయమని కోసిగి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

ఈకేవైసీ కోసం పడిగాపులు

మంత్రాలయం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో ఈకేవైసీ నమో దు కోసం పడిగాపులు కాస్తున్నారు. మంత్రాలయం బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈకేవైసీ కోసం మాధవరం, రచ్చుమర్రి, మాలపల్లి, వి.తిమ్మాపురం, వగరూరు, సూగూరు, బూదురు నుంచి చిన్న పిల్లలను వెంట పెట్టుకుని ఎండవేడిమి సైతం లెక్క చేయకుండా సెంటర్ల వద్దకు వచ్చారు. అయితే ఆధార్ కేంద్రం నిర్వాహకులు మూత వేయడంతో చెట్ల కింద పడిగాపులు కాస్తున్నారు. అధికారులు స్పందించి ఆయా గ్రామ సచివాలయాల్లోనే ఈకేవైసీ చేసేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

చలివేంద్రం ఏర్పాటు

గోనెగండ్ల, మార్చి 29(ఆంధ్రజ్యోతి): గోనెగండ్లలోని ఆర్‌టీసీ బస్టాండ్ వద్ద శనివారం గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఎండలు అధికం కావడంతో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బేతాళబడేసా, రామాంజినేయులు, రమేష్‌నాయుడు, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, నజీర్‌సాహెబ్, తిరుపతయ్య పాల్గొన్నారు.